తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
05 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :**
ఇంటర్ ఉత్తీర్ణత సాధించి అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకాల్వలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో నాణ్యమైన విద్య అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు, నైపుణ్యాల ఆధారిత కోర్సులు వంటి సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల విద్యార్థి ఉన్నత విద్యలో కొనసాగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లావ్యాప్తంగా డిగ్రీ కళాశాల ప్రవేశాల ప్రచార కార్యక్రమాలు కౌన్సిలింగ్ సమావేశాలు, ప్రచార పత్రాల పంపిణీ కొనసాగించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మి నర్సయ్య అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షకుర్, డాక్టర్ నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని ,అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



### మంచినీటి సరఫరాలో

# ఇబ్బంది ఉండకూడదు

### ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ వేసవి నాటికి మంచినీటి సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా ఉండటానికి బుధవారం గోదావరి నది వద్ద ఇన్‌టెక్‌వెల్ వద్ద నిలువ వున్న నీటిని, పంపులను, వర్షానికి కొట్టుకుపోయిన కట్టలను పునరుద్ధరణ చేసే ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంతో సింగరేణి ఆర్‌జీ-1,2,3, అడ్రియాల, సెంటినరికాలనీ,ౖయెటింక్లయిన్‌కాలనీ, విఠల్‌నగర్, గంగానగర్, సింగరేణి ప్రాంతాలు..చుట్టు పక్కల ప్రాంతాలకు నీటి సరఫరాపై సమీక్ష చేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సింగరేణి కాలరీస్ నుంచి ఏ మాత్రం నీటిఎద్దడి రాకుండా అందరికి అందించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం కూడా అందరికి నీటిని సరఫరా చేస్తామని,దానికి అనుకూలంగా ఈసారి మేడిపల్లి ఓసి నుండి నీటిని గంగానగర్ ఫిల్టర్‌బెడ్ వద్దకు తీసుకువచ్చి అక్కడి నుండి పంపింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఓసి-5లో కొత్తగా బోర్లు వేస్తున్నామని ఆ నీటిని ఫైవింక్లయిన్ ఫిల్టర్‌బెడ్‌కు ఏర్పాటు చేస్తున్నామని జీఎం తెలిపారు.ఈ విధంగా భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు,

మిగతా 6లో




# పబ్లిక్ టాయిలెట్స్ డోర్ లేక ఇబ్బందులు

### మండలానికి వచ్చే ప్రజలకు అవస్థలు

**గంభీరావుపేట మార్చి 04(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఉన్నటువంటి మూత్రశాలు, మరుగుదొడ్లు డోరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు, ప్రయాణికులు, కార్మికులు, మహిళా ఉద్యోగులు, విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి గంభీరావుపేట కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. కాగా మండల కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో మూత్రశాలలకు వెళ్లాల్సి వస్తే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నది. 20 రోజుల క్రింద గ్రామసభలో మరమ్మత్తులు చేస్తానని చెప్పినప్పటికీ అది అలాగే ఉండిపోయిందనిమరి మహిళలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం, తహసిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వేములవాడ/బోయినపల్లి (జనంసాక్షి) :**
వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి వారి అనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా

మిగతా 6లో



# బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

### కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగర్వాల్

**వేములవాడ/బోయినపల్లి (జనంసాక్షి):**
బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఈ రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు.రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి, రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

# బ్రహ్మోత్సవాల్లో మౌలిక వసతులు కరువు



**మార్చి4 జనం సాక్షి బ్యూరో** ధర్మపురి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లో కనీస వసతులు త్రాగునీరు, ఫ్యాను, కూర్చోవడానికి షెడ్డు కూడా లేకపోవడం వల్ల వైద్య బృందం ఎండలో విధులను నిర్వర్తించాల్సి వస్తుంది. ఇటీవల మున్సిపల్ ఎన్నికలు జరిగి బల్దియా పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన భక్తులకు అధికారులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం వంటి విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఆర్టీసీ ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో బస్సు సమయ వేళలు ఎనిమిది 30 నిమిషాల తర్వాత లేకపోవడం ఉద్యోగుల విధులు మూడు దశలవారీగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలకు మరియు రెండు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చివరగా రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు డ్యూటీ రోస్టర్ లో భాగంగా తమ వీధులను నిర్వర్తించాల్సి ఉండడంతో అందుకు భిన్నంగా ఉదయం 6 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరియు మధ్యాహ్నము ఒంటిగంట నుండి రాత్రి 9 గంటలకు చివరగా రాత్రి 9:00 నుండి ఉదయం 6 గంటలకు సంబంధిత జిల్లా అధికారులు రోస్టర్ విధానాన్ని మార్చడంతో వైద్య బృందానికి రవాణా ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ప్రజలు అధికారులను కోరారు.ద

# రైతులకు రైతు బంధువు లేదు, వ్యవసాయానికి నీరు అందిస్తలేరు రాష్ట్ర ప్రభుత్వం బిజెపి నిరసన



**ముస్తాబాద్ మార్చి 4 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ గత రెండు సీజన్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వేయనందుకు ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని రైతు బంధు వెంటనే రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని చెల్లించాలని ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని అందిస్తూ పెండింగ్ లో ఉన్న కెనాల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వచ్చే మండుటెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని, ముస్తాబాద్ లింగని కుంట ద్వారా తాగు మరియు సాగు నీటిని అందించాలని స్థానిక ముస్తాబాద్ తహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి గారు , జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవిందర్ ,ఉపసర్పంచ్ దగ్గు భవిత-నవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వరి వెంకటేష్, కటకం మహేష్,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,చిగురు వెంకన్న,రవి,సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి,నందం,కనకయ్య,తిరుపతి,పేద్దూరి శ్రావణ్,నర్ర ప్రశాంత్,గుడికందుల మహేందర్ రెడ్డి , గూడ బాల్ రెడ్డి,ఆకాష్, గూడ మహేందర్, వెంకటేష్,సోషల్ మీడియా కో కన్వీనర్ ధన్యోకుమార్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లింగ్ నిర్మాణానికి భూమి పూజ

**ముస్తాబాద్ మార్చి 4 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఈ జి ఎస్ ద్వారా మహిళా బిల్డింగ్ నిర్మాణం లో భాగంగా భూమి పూజ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను, ఉప సర్పంచ్ గూడెపు వెంకటేష్, సి సి శ్రీనివాస్, సి ఏ నగునూరి జమున,కార్యదర్శి పరశురాములు, వార్డు సభ్యులు సాయి కుమార్, మచ్చ శిరీష్ సుమన్, కర్రోళ రోజా నవీన్, బోదేల్లి పద్మ మైసయ్య, నగునూరి సత్యచంద్రం, ఫీల్డాసిస్టంట్ కషోల్ల దుర్గప్రసాద్, గ్రామశాక జోగిల్లి నాగరాజు , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకాని అశోక్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది అంజయ్య,అంకని భాను, మురళి,మచ్చ లింగం, రంజిత్, ప్రవీణ్, ఎల్లయ్య మహిళా సంఘం నాయకులు అనూష, లావణ్య, సాంతవ్వ, వజ్రవ్వ, పద్మ, మంజుల, దేవవ్వ మరియు గ్రామస్థులు పాల్గొన్నారుఈ కార్యక్రమం లో భాగంగా సర్పంచ్ రొడ్డ భాగమ్మ మాట్లాడుతూ అభివృద్ధి కొరకు అందరం కలిసి పనీ చెయ్యాలని కోరారు



# ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన



**జగిత్యాల బ్యూరో మార్చి4 ( జనం సాక్షి )**జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్ బుగ్గారం గ్రామంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం పరిశీలించారు. ముందుగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, నిర్మాణ పనులు నాణ్యతతో సాగాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి భోజన నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలను పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, పోషకాహారం పంపిణీ, పరిశుభ్రతపై ఆదేశాలు జారీ చేశారు.బుగ్గారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి రాబోయే పరీక్షల కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. విద్యార్థులు సమయపాలనతో చదివి మంచి ఫలితాలు సాధించాలని, తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని ముందుకు సాగాలని సూచించారు.తదుపరి బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పన్నుల వసూళ్ల 100శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 90 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపివో, ఎంఈఓ, బుగ్గారం సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణహాని తలపెట్టి సానుభూతి డ్రామాలాడుతున్నారు ఎమ్మెల్యే రమణారెడ్డి

## గీరెడ్డి మహేందర్ రెడ్డి ఫైర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి) కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి రాజకీయ ముసుగులో సాగిస్తున్న అరాచకాలు, అవినీతి దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీరెడ్డి మహేందర్ రెడ్డి ధ్వజమెత్తారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రమణారెడ్డిపై నిప్పులు చెరిగారు.తన అవినీతి సామ్రాజ్యం కూలిపోతుందనే భయంతోనే రమణారెడ్డి తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.రమణారెడ్డి కేవలం ఒక ఎమ్మెల్యే కాదు, ఆయనో పెద్ద అవినీతి తిమింగలం అని మహేందర్ రెడ్డి విమర్శించారు.ఇన్నాళ్లూ ఆయన అక్రమాలతో ఇబ్బంది పడ్డ బాధితులు ఇప్పుడు ధైర్యంగా బయటకు వస్తున్నారు. ఈ పాపాలు ఎక్కడ బట్టబయలు అవుతాయో అన్న వణుకు రమణారెడ్డిలో మొదలైంది అని ఎద్దేవా చేశారు.గూండాలతో దాడి చేయించి.బాధితుడినే నిందితుడిగా మార్చారుఎమ్మెల్యే రమణారెడ్డి మరియు 8వ వార్డు కౌన్సిలర్ ఏనుగు శ్రీధర్ రెడ్డి తనను పదేపదే ఫోన్ చేసి పిలిపించారని మహేందర్ రెడ్డి వెల్లడించారు.కామారెడ్డి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని రమ్మంటే, ఒక మధ్యవర్తిలా నేను వెళ్లాను. కానీ, అక్కడ వందలాది మంది బీజేపీ కార్యకర్తలతో నాపై దాడి చేయించి, నన్ను బలిపశువును చేశారు. 65 ఏళ్ల వయసున్న నేను ఒక్కడినే వందలాది మంది ఉన్న చోటికి దాడికి వెళ్తానా ఇది రమణారెడ్డి ఆడుతున్న పక్కా ప్లాన్ కాదా అని ప్రశ్నించారు.దమ్ముంటే గుడిలో ప్రమాణం చేద్దాం రండని,నేను దాడి కోసం వెళ్లలేదని పచ్చిబట్టలతో గుడిలో ప్రమాణం చేస్తాను. నన్ను పిలవలేదని రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి ప్రమాణం చేయగలరా,రమణారెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఘటనలో నా వెంట ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉన్నా.ఇంద్ర చౌక్ నుండి రమణారెడ్డి ఇంటి వరకు నేను ముక్కు నేలకు రాస్తాను.రమణారెడ్డి ఊసరవెల్లి' రాజకీయం. ప్రజలు గమనిస్తున్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రమణారెడ్డి, ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికే ఈ హత్యాయత్నం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు.గతంలో విద్యార్థి ఉద్యమాల సమయంలో రమణారెడ్డి కుటుంబాన్ని కాపాడింది షబ్బీర్ అలని గుర్తు చేశారు. ఇంతటి దిగజారుడు, చిల్లర రాజకీయం చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల వల్ల నాకు ప్రాణహాని ఉందని, పోలీసుల రక్షణ కావాలి. నా కారును ధ్వంసం చేసి, నాపైనే అక్రమ కేసులు పెట్టడం రమణారెడ్డి అహంకారానికి నిదర్శనం.ఈ ఊసరవెల్లి రంగులు ప్రజల ముందు బయటపడ్డాయి.ఈ అక్రమ కేసులపై నేను న్యాయపోరాటం చేస్తాను, రమణారెడ్డి నిజస్వరూపం బయటపెట్టే వరకు నిద్రపోను అని మహేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, బిక్నూర్ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం బోరు మోటర్ బిగింపు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద చేతి పంపుకు భక్తుల సౌకర్యార్థం కొత్తమోటార్ ను బుధవారం బిగించారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య - బానేష్, ఎలుక లక్ష్మీ - సదానందం, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త మోటార్ పెట్టించినందుకు 12 వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి అభయాంజనేయ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని దండెవెన సంధ్య బానేష్, ఉపసర్పంచ్ ఎలుక లక్ష్మీ - సదానందం లు కోరారు.



# చందనపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో శ్రీనివాస జనరల్ కంటి హాస్పటల్ వారిచే బుధవారం ఉచిత పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో పెద్ద శంకరు గ్రామ ప్రజలు పాల్గొనగా డాక్టర్ భవ్య ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత ంస్వామి, రామగిరి వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ సునీల్ కుమార్, దాసరి కిరణ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు సరిపడే ఇసక పోయాలి..సీపీఐ నాయకులు డిమాండ్



**గన్నేరువరం, మార్చి 04 (జనంసాక్షి):**గన్నేరువరం మండల కేంద్రం లో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ నాయకులు మాట్లాడుతూ గన్నేరువరం లో మంజూరు అయిన ఇందిరమ్మ లబ్ధిదారులకు సరిపోయేంత ఇసుక పోయాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో సరిపడేంత ఇసుక లేక నిర్మాణం చాలా ఆలస్యం అవుతుందని అన్నారు. అధికారులు వెంటనే పర్యవేక్షణ చేసి వారికి ఇసుక వచ్చే విధంగా చూడాలని సిపిఐ నాయకులు అన్నారు. లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం పూర్తయ్యసరికి 20 నుండి 30 ట్రిప్పులు ఇసుక వరకు పడుతుంది. కానీ టోకెన్ పెట్టిన ఇసుక రాకుండా పోతుందన్నారు. ఇసుక కావాలనుకుంటే ప్రైవేట్ గా పోసుకోవాలని అనుకుంటే అడ్డగోలు రేటు తీసుకుంటున్నారని అన్నారు. వివిధ గ్రామాల్లో బెస్మెంట్ వరకు మాత్రమే ఉన్నాయి. ఎన్నో ఏండ్ల నుండి నివాసం ఉంటున్నా కానీ పరంపోగు అని చెప్పి ఇండ్లు ఆపుతున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను వెంటనే గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కాంతాల అంజిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి లు పిప్పాల కనకయ్య, కూన మల్లయ్య,గ్రామ కార్యదర్శులు బోయిని మల్లయ్య,సహాయ కార్యదర్శి బొమ్మకంటి ఆంజనేయులు, మండల నాయకులు ఎండి నాయ్యిమ్, రాపోలు రాయమల్లు, చొక్కాల శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



**ఆర్మూర్, మార్చి 4 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం హోలీ సంబరాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కు రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో యువత కూడా రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే తరాలకు మనం ఇచ్చే కానుక... మంచి ప్రామాణిక రాజకీయ విలువలు కలిగిన పాలన ప్రజలకు అందించడమే మా లక్ష్యం అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆర్మూర్ పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పు గొప్ప ప్రజా తీర్పు అని అన్నారు. ఈ హోలీ రంగులు మీ జీవితాన్ని ఆనందమయం చేయాలని, మీరు అనుకున్నవన్నీ నెరవేరాలని కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, వినోద్, రామచందర్, నూకల శేఖర్, సదక్ ప్రమోద్, గంగ మోహన్, జీవన్ పాల్గొన్నారు.

## రుద్రంగి ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్



**రుద్రంగి మార్చి 4 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కొలువైన రుద్రంగి శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి, ముంజ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అలాగే ముంజ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరవుతానని ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అబిలాష్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు కోమిరె శంకర్, ఎర్రం గంగ నరసయ్య, తర్రె లింగం, తర్రె మనోహర్, తూమ్ జలపతి, పల్లి భూమేష్, శీలం మీనయ్య, పుట్టపు మహిపాల్, పూదరి మహిపాల్, దేశవాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్కే డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ కామారెడ్డి స్థాయి ఉపన్యాస పోటీలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల కామారెడ్డిలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్, జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను నేడు ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మేరా యువ భారత్ డి వై ఓ శైలి బెల్లాల్, తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంజయ్య, ఆర్కే సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో మై భారత్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి విద్యార్థులందరూ ఉదయం 10.00 గంటలకు హాజరవ్వాలని, ఎవరైతే ఈ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ తో విజేతలుగా నిలుస్తారో వారిలో 5గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, ఇలాంటి కార్యక్రమాలలో యువత ఎల్లప్పుడూ పేర్కొన్నారు.

## విజయ్ హై స్కూల్‌లో ఘనంగా ఫేర్వెల్ వేడుక



**ఆర్మూర్,మార్చి 4 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని విజయ్ హై స్కూల్ లో 2025?26 విద్య సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థుల కోసం ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయ్ విద్య సంస్థల అధినేత డా. అమృత లత హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. పాఠశాల కర్సాండెంట్ టి.కవితా దివాకర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ప్రిన్సిపాల్ జి. రమాదేవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి డా. అమృత లత మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. చివరగా పదవ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, వారి భవిష్యత్తు విజయాల కోసం ఆశీర్వదిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## భూపతిపూర్ జడ్‌పీహెచ్ఎస్ 10వ తరగతి విద్యార్థులకు యువ మిత్ర యూత్ పరీక్షా సామగ్రి పంపిణీ

**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులకు యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేశారు. రాబోయే బోర్డు పరీక్షల్లో విద్యార్థులు ధైర్యంగా, నమ్మకంతో రాయాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువ మిత్ర యూత్ సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండి సహకరిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు యువ మిత్ర యూత్ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు యువత సేవాభావాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, జక్కుల రాజేంద్ర ప్రసాద్ మరియు మహేష్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు ధనపురి సాగర్




**కరీంనగర్ టౌన్ మార్చి-4 ( జనం సాక్షి )** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 16 వ డివిజన్ మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 19 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్నపత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షల్లో ఏ విద్యార్థి అయితే 555 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమేష్ సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి,ఐ.మన్ సాయి, హిమ సాయి, టి . శ్రీరామ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ల సమావేశం



**ముస్తాబాద్ మార్చి 4 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ ఆధ్వర్యంలో 22 గ్రామాల సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల పూర్వ అధ్యక్షులు చిగురు నరేష్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల గ్రామాల అభివృద్ధి నీటి సమస్య రైతులకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు నిధులు సమకూర్చడానికి ప్రతి గ్రామం నివేదికలను ఏర్పాటు చేసుకొని నిధులు సమకూర్చే విధంగా కృషి చేసుకోవాలని సర్పంచులకు సూచనలను సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## బిజెపి జిల్లా కార్యదర్శి వెంకటేష్



**రుద్రంగి మార్చి 4 (జనం సాక్షి)** రుద్రంగి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అనారోగ్య సమస్యలతో కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ కస్తూర్బాగాంధీ పాఠశాలను రాత్రి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలలోని వంట గదిని అలాగే కూరగాయలు భద్రపరిచే స్థలాన్ని పరిశిలించడానికి అనుమతి కోరగా పాఠశాల సిబ్బంది నిరాకరించారు.తప్పకుండ లోనికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుంటామని అన్న కూడా అనుమతించలేదు ,పాఠశాలలోకి అనుమతించకపోయిన పర్వాలేదు కానీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పౌష్టికాహారం అందించాలని,పాఠశాలలో అనునిత్యం అందుబాటులో వైద్య అధికారి ఉండేలా చూసుకోవాలని అన్నారు.బిఆరెస్ కాంగ్రెస్ ప్రభుత్వల నిర్లక్ష్యంతో గురుకుల విద్యార్థులు కస్తూర్బాగాంధీ విద్యార్థులు ఫుడ్ ఫాయిజన్ తో ఎంతో మంది మరనిస్తున్నారని గుర్తు చేశారు.పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా చూసుకోవాలని అలాగే పౌష్టికాహారం అందించాలని వైద్య సేవలు నిత్యం అందించాలని డిమాండ్ చేశారు.ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే విద్యార్థుల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పడాల గణేష్,బోయిని రాజు,పెద్ది శ్రవణ్, పాల్గొన్నారు.

# నర్సరీని సందర్శించిన పెద్దపల్లి ఏపీడి



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీని పెద్దపల్లి ఏపీడి సత్యనారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. నర్సరీ మొక్కలకు రోజుకు రెండుసార్లు వాటర్ పట్టాలని, లాస్ట్ ఇయర్ ఉన్న చెట్లను కూడా వాటర్ పట్టించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, ఏపీవో సదానందం, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం ఘటనపై ఏసీపీ విచారణ



**ముత్తారం మార్చి 04(జనంసాక్షి)** ముత్తారం మండలం కాసార్లగడ్డ గ్రామంలో భూవివాదం నేపథ్యంలో మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ బుధవారం విచారణ చేపట్టారు.గ్రామంలో రామాలయ నిర్మాణం విషయ ంలో నెల రోజులుగా వివాదం కొనసాగుతోంది. 40 ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న కేతిరి లక్ష్మి,సారయ్య కుటుంబం స్థలాన్ని ఖాళీ చేయాలని కొందరు ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో ఇరు వర్గాల మధ్య గొడవ జరగగా లక్ష్మికి గాయాలయ్యాయి.తమ ఇంటిని కూలగొట్టి దాడి చేశారని మనోవేదనతో లక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.ఆమెను గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ఏసీపీ రమేష్ విచారణ చేపట్టి వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై రవికుమార్ తోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల బంజారా డ్యాన్స్ కార్యక్రమం



**కథలాపూర్, మార్చి 4(జనం సాక్షి** కథలాపూర్ మండలంలోని భూషణ రావుపేట గ్రామంలో ఈసీసీఈ డే తిమ్ సుజనాత్మకత స్థానిక సంస్కృతిని జరుపుకుందాం నిర్వహించడం జరిగింది భూషణరావుపేట 2 అంగన్వాడి కేంద్రాలలోని ప్రీస్కూల్ పిల్లల పైన వారి యొక్క బంజారా డాన్స్ నిర్వహించడం జరిగింది పిల్లలతో పాటు తల్లులు కూడా కేంద్రంలో ఆనందంగా పాల్గొనడం జరిగింది ఆటపాటలతో కూడిన విద్యను పోషణతో కూడిన విద్య అంగన్వాడీ కేంద్రాలు లభిస్తుందని ప్రీస్కూల్ హాజరు పెంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్ధం మహేందర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# మినిస్టర్ పొన్నం క్యాంప్ కార్యాలయం వద్ద మిన్నంటిన హోలీ సంబరాలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనంసాక్షి):** నేడు హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని పొన్నం కాంప్లెక్స్ లోని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, పర్వతాల మల్లేశం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసయ్య, పడాల అజయ్ గౌడ్, వంగల విద్యాసాగర్, యాగండ్ల అనిల్ కుమార్, ఆనంద్, ఎండి సలీముద్దీన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ గడ్డం శ్రీరాములు, మునిగంటి అనిల్ తో పాటు పలువురు నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు శాసనసభ్యుల సహకారంతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని, ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల జీవితాలు రంగుల మయం కావాలని అన్నారు.

# చీమలకుంటపల్లిలో కరెంట్ కష్టాలు పట్టించుకోని విద్యుత్ అధికారులు



గన్నేరువరం, మార్చి 04 (జనంసాక్షి): గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో కరెంటు కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామంలోని మూడు ట్రాన్స్ఫార్మర్స్ లూజ్ లైన్, ఓవర్ లోడ్ తో ప్రతిరోజూ రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఫ్యూజ్ వైర్ పోతుందని, ట్రాన్స్ఫార్మర్ పైకి రైతులే ఎక్కి ఒక్క రోజుకు ఐదు.ఆరు సార్ల ఫ్యూజ్ వైర్ వేసుకుంటున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు కష్టాలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన డిసి హెచ్ఎస్ రవీందర్



గంభీరావుపేట మార్చి 04(జనం సాక్షి);రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజు అకస్మాత్తుగా డి సి హెచ్ ఎస్ రవీందర్ తనిఖీ చేపట్టారు తనిఖీలో భాగంగా హాస్పిటల్ లో ఎంతమంది పేషెంట్లు ఉన్నారు వారి సౌకర్యాలు గురించి పరిశీలించారు హాస్పిటల్ లో ఉన్న పేషంట్లను మందులు సరిగా అందుతున్నాయా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుజన్, వెంకటరమణ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

## లాడ్జిలో యువకుడు అనుమానస్పద మృతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 4 (జనంసాక్షి)** వేము లవాడలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన భూక్య మోహన్ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. యువకుడిది హత్యనా..! ఆత్మహత్యనా తేలాల్సి ఉంది. లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పట్టణ సీఐ వీరప్రసాద్ తన సిబ్బందితో చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# సోలార్ పవర్ ప్రచార వాహనం ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్




**కరీంనగర్ బ్యూరో, మార్చి 04 (జనంసాక్షి):** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా సోలార్ విద్యుత్ అవగాహన ప్రచార వాహనాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కలెక్టరేట్ నుండి ప్రారంభించారు.'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు వివిధ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా టీఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో జిల్లాలోని 16 మండలాల పరిధిలో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇంటి డాబాపై సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసుకొని ప్రతి నెలా 360 యూనిట్ల సోలార్ విద్యుత్ వరకు పొందవచ్చునని సూచించారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ కల్పించనుందని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ

**ముత్తారం మార్చి 04(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను పెద్దపెల్లి డీసిపి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రోజువారి కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు.లా అండ్ ఆర్డర్ విషయంలో తీసుకోవాల్సిన విషయాలపై సూచనలు చేశారు.పోలీసులు పబ్లిక్ తో ఏ విధంగా వ్యవహరించాలో కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాడత రమేష్,సిఐ రాజు గౌడ్, ఎస్సై రవికుమార్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 జిల్లా స్థాయి పోటీలు

**గోదావరిఖని, జనంసాక్షి :**
వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 జిల్లా స్థాయి పోటీలు గురువారం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఉద్దేశ్యం100 సంవత్సరాల స్వతంత్ర భారత దేశాన్ని 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయడంలో భాగంగా మహిళలు, పేదలు, యువతీ యువకులను స్వయం సమృద్ధిగా తయారు చేసి సమర్ధవంతమైన నాయకత్వం పెంపొందింపచేసి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని తయారు చేసుకోవడం. ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనాలంటే ఏమి చేయాలి. మై భారత్ పోర్టల్‌లో పోటీదారులు తమ వివరాలు నమోదు చేసుకోవాలి. ఎవరు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు/లేదా పాల్గొనవచ్చు-18 సంవత్సరాలు పైబడి 25 సంవత్సరాలలోపు వయస్సున్న భారతీయ యువతీ యువకులు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొని (తెలుగు/హిందీ/ఇంగ్లీష్) ఏదైనా ఒక భాషలోలో మాట్లాడవచ్చు. జిల్లా స్థాయిలో ఏ విషయం మీద మాట్లాడాలి? మై భారత్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న యువతీ యువకులు (50) యాభై సంవత్సరాల అత్యవసర పరిస్థితి ప్రజాస్వామ్య భారతదేశం నేర్చుకుంటున్న పాఠాలు విషయంపై 3 నిమిషాల పాటు మాట్లాడవచ్చు. ఏ



కొలమానంపై మంచి ప్రతిభ చూపిన వారిని,ఎంత మందిని స్టేట్ లెవెల్‌కు సెలెక్ట్ చేస్తారు? కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు మొత్తం 100 మార్కులు కేటాయించారు. ఇందుకోసం వివిధ విభాగాలలో నిష్ణాతులైన ఐదుగురు (05) నిపుణులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. వీరు ఈ 100 మార్కులను-ఆరు క్రైటీరియాలు గా విభజిస్తారు. (1). కంటెంట్ రిలవెన్స్‌కి 20 మార్కులు,(2). క్లారిటీ అండ్ స్ట్రక్చర్ కి 15 మార్కులు, (3). వెర్బల్ కమ్యూనికేషన్ అండ్ బాడీ లాంగ్వేజ్‌కి 25 మార్కులు,(4). ఇన్నోవేషన్ అండ్ క్రియేటివిటీకి 20 మార్కులు,(5). లాంగ్వేజ్ అండ్ ఫ్లూయెన్సీకి 10 మార్కులు, (6) సమయపాలనకి 10 నిముషాలు. 100 మార్కులకు గాను అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురిని (05)ని స్టేట్ లెవెల్ రౌండ్‌కి సెలెక్ట్ చేస్తారు.

స్టేట్ లెవెల్‌లో ఏ విషయం మీద మాట్లాడాలి-2026 కేంద్ర బడ్జెట్: 2047 లక్ష్యంగా అభివృద్ధి చెందిన భారతదేశం వైపు భారతీయ యువతీ యువకులను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి,బలోపేతం చెయ్యడానికి చేపట్టిన చర్యలు. స్టేట్ లెవల్ కార్యక్రమం ఎప్పుడూ నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన తేదీలు, వేదికను డిస్ట్రిక్ట్ లెవెల్‌లో గెలుపొందిన వారి వివరాలను మై భారత్ యువ కేంద్రం, కరీంనగర్ వారికి అందజేస్తాం. అక్కడ నుండి కరీంనగర్ జిల్లా యూత్ ఆఫీసర్ ద్వారా స్టేట్ లెవెల్ వివరాలు తెలియజేస్తారు.



## మంచినీటి సరఫరాలో
# ఇబ్బంది ఉండకూడదు
### ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్

గోదావరి నీళ్లు కలిపి సింగరేణి కాలరీలకు..చుట్టుపక్క ప్రాంతాలకు అందించడం జరుగుతుందని జీఎం తెలిపారు. వేసవికాలపు దృష్ట్యా అందరు తమవంతుగా నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేసారు. జీఎం వెంట ఎస్‌ఓటు జీఎం కె. చంద్రశేకర్, డివైజీఎం (సివిల్) కేడీఎన్ వరప్రసాద్, మేడిపల్లి ఓసి మేనేజర్ ఏ. మల్లికార్జున్, గుర్తింపు సంఘం డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
### నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**
వార్డు అధికారులు భాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ,నగరపాలక సంస్థకు మధ్య వార్డు అధికారులు వారధిగా పనిచేయాలని అన్నారు. శానిటేషన్ నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని అన్నారు. ఈ నెలతో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి పన్ను వసూళ్లు ఆశించినంతగా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చిలోపు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. వార్డు అధికారులతో రోజు వారీగా పన్ను వసూళ్ల పురోగతి ని సమీక్షించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే నీటి బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ రుసుము లక్ష్యానికి అనుగుణంగా వసూలు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంపొందించే దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. అలాగే కొత్త ఆదాయ మార్గాలు అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి.రామన్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఈ నెల 7న శ్రీ పోశమ్మల బోనాల మహోత్సవం

**ఎల్లారెడ్డిపేట, మార్చి 04, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఈ నెల 7న శ్రీ పోచమ్మల బోనాల మహోత్సవం జరుగుతుందని ఈ పండుగలో అందరు హాజరై విజయవంతం చేయాలని బుధవారం దేవాలయ కమిటీ, వేణుగోపాల రెడ్డి సంఘ సభ్యులు ప్రజలను కోరారు. ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్‌లో సభ్యులందరికి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ బోనాల మహోత్సవంలో గ్రామంలోని అన్ని పోచమ్మల బోనాలు తీయడం జరుగుతుందన్నారు. భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృప పొందాలని కోరారు.

## బండలింగంపల్లి గ్రామంలో మహిళా సంఘాల వివో భవన నిర్మాణాలకు భూమి పూజ

**ఎల్లారెడ్డిపేట, మార్చి 04, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో వైభవ లక్ష్మి, సరస్వతి, వెన్నెల, సంతోషిమాత మహిళ వివో గ్రూప్‌ల భవన నిర్మాణాలకు బుధవారం బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ భూమి పూజ చేశారు. ఈ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ మాట్లాడుతూ నాలుగు వివో భవన నిర్మాణాలను రెండు నెలల లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళ గ్రూపులకు మీటింగ్ హాల్ కూడా మంజూరు చేయిస్తానని సర్పంచ్ మహిళలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు, పాలవర్గం మాచర్ల కిషన్, ఎల్లం, మారుపు దయాకర్‌రెడ్డి, బాలచందర్‌రెడ్డి, వివో గ్రూప్ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల ఆధ్వర్యంలో
# అంబరాన్నంటిన హోలీ సంబరాలు
### జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ..

**కరీంనగర్ బ్యూరో మార్చి 04 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా టీఎన్జీవోల అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులతో కలిసి రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపుతూ అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ , జిల్లా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు తదితరులు కలిసి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నివాసానికి వెళ్లి వారికి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. హోలీ పండుగ చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలసి ఆనందంగా జరుపుకునే పండుగ అని నాయకులు పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, శీతాకాలానికి ముగింపు పలుకుతూ వసంత ఋతువుకు స్వాగతం పలికే పండుగగా హోలీని భావిస్తామని తెలిపారు. డప్పు చప్పుల మధ్య జరిగిన ఈ రంగుల హోలీ సంబరాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని మరింత బలోపేతం చేశాయి. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్రా, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, నాయకులు కోట రామస్వామి, శంకర్ రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, ఎవి. రాజేశ్వరరావు, నగేష్ గౌడ్, బైరి శ్రీనివాస్, కోటేశ్వర అల్లే శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**తహసీల్ కార్యాలయంలో పరిశీలన**

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతు కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్యాడ్ ల పంపిణీ





**సుల్తానాబాద్,మార్చి 04(జనంసాక్షి) :** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందించడం జరుగుతుందని అంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం, పట్టణంలోని. జెడ్పి ఎస్,ఎస్,బాలుర బాలికల ప్రభుత్వ జూనియర్ హై స్కూల్ సుల్తానాబాద్ నందు పాడ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వంతోపాటు వివిధ స్వచ్ఛంగా సంస్థలు అన్ని విధాల అండగా ఉంటున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు బుర్ర ఓంకార్ గౌడ్,కోశాధికారి తుమ్మ వెంకటేశం,ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్,దేవసాని సన్నీ. శ్రీనివాస్, ఎల్లా మల్లేశం, ప్రధానోపాధ్యాయులు పద్మశ్రీ,టి దివాకర్ రావు,రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాగినేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనం పూర్తి కావాలి

○ సర్పంచ్ సోమకుమార్ డిమాండ్





**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామం లో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని సర్పంచ్ సోమ కుమార్ డిమాండ్ చేశారు. గ్రామ చిన్నారుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని, మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాల భవన నిర్మాణ ఆవశ్యకతపై సోమ వారం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గత మూడేళ్లుగా పాఠశాల భవనం లేక గ్రామ విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పసిపిల్లలు చదువు కోసం ప్రతిరోజూ ఆటోల్లో దూర ప్రాంతాలకు వెళు ్తంటే తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ తెలిపారు. మరికొందరు విద్యార్థులు సౌకర్యాలు లేకపోయినా చెట్ల కిందనే పాఠాలు వింటున్నారు. ఈ విద్యా సంవత్సరం ముగిసేలోపు భవన పనులు పూర్తి కావాలి. వచ్చే జూన్ లో స్కూల్ పునఃప్రారంభం అయ్యే నాటికి విద్యార్థులు కొత్త భవనంలోకి అడుగుపెట్టేలా అధికారులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

## లేబర్ కమిషనర్ పమేలా సత్పథికి శుభాకాంక్షలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయంలోని అంజయ్య భవన్‌లో నూతనంగా లేబర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పామెలా సత్పథిని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ బృందం బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లేబర్ కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత జరిగిన పరిణామాలు, నిర్వహించిన సమావేశాలు, జనక్‌ప్రసాద్ వెంట కనీస వేతన సలహా మండలి సెక్రటరీ జాజు, మెంబర్లు నరసింహారెడ్డి, రాజు ముదిరాజు, అలాగే ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పాల్గొన్నారు.

## 'ఖని'లో ఘనంగా హోలీ సంబరాలు..

### సంబరాల్లో నగర మేయర్ మహంకాళి స్వామి..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో బుధవారం ఉదయం నిర్వహించిన హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నాపెద్దా తేడా లేకుండా కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ప్రజలతో మమేకమై పనిచేస్తుందని అన్నారు. రామగుండం నగరం 2029 నాటికి సకల సౌకర్యాలతో సంపూర్ణంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రూ. 800కోట్లతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సంబరాలలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గతంలోనేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న వాక్యం

○ ఇప్పుడు నేను వస్తా బిడ్డ సర్కారు దవాఖానకు అంటున్న ప్రజలు

○ వైద్య సేవలో ప్రజలకు 24 గంటలు అండగా నిలిచి చికిత్స అందిస్తున్న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

○ పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష - ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ప్రత్యేక దృష్టి



**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :** గతంలో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే నానుడి ఉంది, కానీ రోజులు మారాయి ఇప్పుడు మేము వస్తాము సర్కార్ దవాఖానకు అనే మాట వినిపిస్తుంది పెద్దపల్లి జిల్లా ప్రజల మాటలు వినిపిస్తుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందలాదిగా చికిత్స కోసం వస్తున్నారు, ఇంత గొప్ప స్పందన కి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు సహాయ సహకారాలతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ నిరంతర పర్యవేక్షణ వల్ల ఇంత అభివృద్ధి జరుగుతుంది. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ మంగళవారం చికిత్స పొందిన ప్రజల వివరాలు వెల్లడించారు. - వివరాల్లోకి వెళితే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రోజు రోజుకి వైద్య సేవలలో దూసుకుపోతుంది, గడిచిన ఫిబ్రవరి నెలకు గాను ఆసుపత్రి లో నమోదు అయిన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం 22447 మంది ఔట్ పేషెంట్లు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు, ఇందులో 9758 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో, 660 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 4263 మంది చిన్న పిల్లల విభాగంలో, 3364 మంది గైనిక్ విభాగంలో, 410 మంది ఆర్థో విభాగంలో, 1509 మంది కంటి విభాగంలో, 675 మంది ఈ ఎన్ టి విభాగంలో, 1039 మంది చర్మ విభాగంలో మరియు 574 మంది దంత విభాగంలో వైద్య సేవలు పొందారు. అదే విధంగా 1872 మంది ఇన్ పేషెంట్లు గా వైద్య సేవలు పొందారు, ఇందులో 849 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో, 50 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 433 మంది చిన్న పిల్లల విభాగంలో, 273 గైనిక్ విభాగంలో, 90 మంది ఆర్థో విభాగంలో మరియు 174 మంది కంటి విభాగంలో ఇన్ పేషెంట్ వైద్య సేవలు పొందారు. వీటితో పాటు 54 ఆర్థో శస్త్ర చికిత్సలు, 81 జనరల్ సర్జరీ శస్త్ర చికిత్సలు, 164 కంటి శస్త్ర చికిత్సలు, 25 చెవి ముక్కు ఔ గొంతు శస్త్ర చికిత్సలు మరియు 409 డెంటల్ శస్త్ర చికిత్సలు చేశాము. గడిచిన నెలలో మొత్తం 184 డెలివరీలు చేశాము, అదేవిధంగా 27859 ల్యాబ్ టెస్టులు, 2062 అల్ట్రా సౌండ్ స్కానింగ్, 133 టిఫ్ఫా స్కానింగ్, 722 ఈ సి జి, 255 2 డి ఎకో, 1880 ఎక్స్ రే, 724 ఫిజియో థెరపీ మరియు నవజాత శిశువులకు ఇప్పటి వరకు దాదాపుగా,700 మంది శిశువుల కి ట్రీట్మెంట్ చెయ్యడం జరిగింది. 308 ఆరోగ్య శ్రీ సేవలు అందించడంతో పాటు పాటు ప్రత్యేకంగా 8 లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,1 యూరాలజీ శస్త్ర చికిత్స మరియు 9 రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలు చేయడం జరిగింది. కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు పెద్దపల్లి ఆసుపత్రిలో అందుతున్న అన్ని రకాల వైద్య సేవలు ఉపయోగించుకోవాలి అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు అదే విధంగా పై సేవలలో రోగులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చు అని తెలిపారు. హాస్పిటల్ లో ఎక్కడైనా ,ఏదైనా సేవలలో ఇబ్బంది కలిగినా,లేదంటే పేషెంట్ సర్వీస్ గురించి ఏమైనా సలహాలు ,సూచనలు ఉంటె ,ఇవ్వగలరని సూపరింటెండెంట్ ఒక ప్రకటన లో తెలిపారు.



## కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జనంసాక్షి :** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రామారెడ్డి మండలానికి చెందిన గ్రామాల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి,రామారెడ్డి మండలం అన్నారం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు, మాచారెడ్డి మండలంలోని రైతు వేదికలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పల్వంచ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ,బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మాదాపూర్ గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ కామారెడ్డి నియోజకవర్గము భిక్నూర్ మండలంలోని రైతు వేదికలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, రాజంపేట మండలం తలమడ్ల గ్రామ రైతు వేదికలో తలమడ్ల గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కామారెడ్డి పట్టణం మరియు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.



## ఈనెల 9 వరకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు డి 83, డి 86. కాలువ ద్వారా రైతులకు నీటి సరఫరా

**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :**



శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా సాగునీరు డి-83, డి-86 కాలువలకు పెద్దపల్లి జిల్లా యందు 5వ విడత నీటి విడుదల మార్చి 1వ తేది నాడు ప్రారంభ మైనది. ఈ విడతలో 8 రోజుల పాటు అనగా 9 మార్చి వరకు నీటి విడుదల జరుగును. సాగు నీరు అన్ని కాలువ లకు చివరి వరకు అందించుటకు నీటిపారుదల శాఖ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. కాబట్టి రైతులు సిబ్బందికి సహకరించి తమ పొలాలకు ఉపయోగించుకోగలరని పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి విజ్ఞప్తి చేశారు.

## పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**పెద్దపల్లి,మార్చి 04(జనంసాక్షి) :**

జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో 2026-28 రెండేళ్ల కాల పరిమితికి గాను నూతన కార్యవర్గాన్ని బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ అధ్యక్షులుగా మెతుకు తిరుపతి,ఉపాధ్యక్షులుగా నీలం నరేందర్,తాళ్ళ నరేందర్,ప్రధాన కార్యదర్శిగా సట్టు కనకయ్య,ఆర్థిక కార్యదర్శిగా కర్రె ప్రవీణ్,ప్రచార కార్యదర్శిగా అలుగం కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా వాలుక హనుమంతు,గౌరవ సలహాదారుగా చాట్ల ఆగయ్య, కార్యవర్గ సభ్యులుగా ఒల్లే శ్రీనివాస్ యాదవ్,రామగిరి స్వామి,వడ్డేపల్లి రాజేషం,కర్నె రాజు,సుంకే నర్సింగంలు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మెతుకు తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారి హనుమంత్ కు,సహకరించిన పెద్దలకు,కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వెసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రములో పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్ ప్రవీణ్

**ఎలిగేడు,మార్చి 04(జనంసాక్షి) :**



మండలం లోని బుధవారం ఎలిగేడు గ్రామంలో ఉన్న 1వ, అంగన్వాడీ కేంద్రములో గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు ,చిన్న పిల్లలకు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ పౌష్టికాహారం అందజేశారు. చిన్న పిల్లల బరువులను తూచి ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసారు.ఈ కమిటీ లో సర్పంచ్ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ పౌష్టికాహారాలను అందజేస్తున్న అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంగన్వాడీ బిల్డింగ్ కొరకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్లు జ్యోతి,సరోజ,సరస్వతి,ఆశావర్కర్ పద్మ,బాలింతలు గర్భిణీ స్త్రీలు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.






## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సమావేశం

**సుల్తానాబాద్,మార్చి 04(జనంసాక్షి) :**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెద్దపల్లి జిల్లా నాలుగు మండలాల అధ్యక్షులు పాల్గొని మానవహక్కుల కమిషన్ బలోపేతం పై చర్చించారు.ఇట్టి కార్యక్రమానికి సుల్తానాబాద్ అధ్యక్షులు కేయం లూకాస్,ఉపాధ్యక్షులు బొందుగుల డేనియల్ ,కాల్వ శ్రీరాంపూర్ అధ్యక్షులు పల్లేర్ల రవి,ఓదెల అధ్యక్షులు సంసోను ఎలిగేడు అధ్యక్షులు సురేష్,జూలపల్లి మండల అధ్యక్షులు చిలుకూరి రాజేశం,మంథని రమేష్, న్యాతరి శ్రీనివాస్,న్యాతరి ప్రకాష్,ఈ కార్యక్రమమునకు హాజరైనారు.

## ప్రకాష్ రావుకు అడుగడుగున అభినందనల వెల్లువా!! ఘనంగా ప్రకాష్ రావు జన్మదిన వేడుకలు!!

**సుల్తానాబాద్,మార్చి 04(జనంసాక్షి) :**



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు.బోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రకాశరావు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే విజయ రమణారావుకు చేదోడు వాదోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు గడపగడపకు అందించడంలో ప్రకాశరావు చేస్తున్న కృషి మరువలేనిద న్నారు. ప్రకాష్ రావు రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయరంగంలో ఉన్నత పదవులను అధిరోహించాలని పలువురు కోరారు. పలు కార్యక్రమాలలో మార్కెట్ కార్యదర్శి మనోహర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,చింతల రాజు,అమి రిశెట్టి తిరుపతి,దున్నపోతుల రాజయ్య, సామల రాజేంద్రప్రసాద్, మెరుగు యాదగిరి,రఫిక్,ఆవుల శివకృష్ణ, పల్ల సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల తిరుమల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర నేత ఏగోలపు సదయ్య గౌడ్ ఎల్లమ్మ గుడికి మైక్ సేట్ వితరణ

**సుల్తానాబాద్,మార్చి 04(జనంసాక్షి) :**

సుల్తానాబాద్ మండలం లోని నారాయణపూర్ గ్రామంలో ఎల్లమ్మ గుడికి బిజెపి రాష్ట్ర నాయకులు ఏ గోలపు సదయ్య గౌడ్ మైక్ సెట్ అందజేశారు.అనంతరం సదయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో గుళ్ళకు ఇప్పటి వరకు116 మైక్ సెట్స్ ఇచ్చానన్నారు. గుడికి మైక్ సెట్ అడగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చినందుకు ఎల్లమ్మ గుడి కమిటీ సభ్యులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులుబుర్ర బాణయ్య గౌడ్,బాలసాని శ్రీనివాస్ గౌడ్,మూల హరీష్ గౌడ్,బుర్ర రమేష్ గౌడ్,పొన్నం తిరుపతి గౌడ్,వెగోళం మల్లికార్జున్ గౌడ్,బాలసాని రమేష్ గౌడ్, పడాల శంకర్ గౌడ్,మారేడుగొండ సదయ్య గౌడ్,పడాల మల్లేశం గౌడ్,మూల మొండయ్య గౌడ్,బుర్ర లచ్చున్న గౌడ్,గర్వంద సతీష్ గౌడ్, పొన్నం సంపత్ గౌడ్,శేఖర్ గౌడ్,పరశురాములు గౌడ్,బుర్ర సతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి ఆర్‌జీ-1 జీఎంతో కలిసి గోదావరినది వద్ద ఉన్న ఫిల్టర్‌బెడ్‌ను ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ బుధవారం సందర్శించారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక కుటుంబాలకు రాబోయే వేసవి కాలం దృష్ట్యా మంచినీటి సరఫరాలో ఆటంకం లేకుండా సక్రమంగా జరగడానికి ఏ విధంగా కృషి చేయాలనే ఆలోచనతో సింగరేణి ఆర్జీ.వన్ జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌తో కలిసి గోదావరినది వద్ద ఉన్న ఫిల్టర్‌బెడ్‌ను,నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లాగౌడ్,అధికారులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### ○ హాజరైన కడారి అశోక్ రావు,పల్లె సదానందం ○ బిజెపి కౌన్సిలర్ కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,మార్చి 04(జనంసాక్షి) :**



బుధవారం,సుల్తానాబాద్ ముఖ్యకార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి,కడారి అశోక్ రావు, పల్లె సదానందం హాజరై, ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో, పోటీచేసిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కౌన్సిలర్ గా విజయం సాధించిన, 3వ,వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి అశోక్ రావు,పల్లె సదానందం, మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికల్లో సుల్తానాబాద్ పెద్దపల్లిలో బిజెపి అభ్యర్థులు పోటీచేసి గట్టి పోటీ ఇవ్వడం జరిగిందన్నారు. పోటీలో గెలుపు ఓటములు ఏదైనా, రానున్న రోజులలో బిజెపి గెలుపు నకు నాంది అని స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సంచలనమైన విజయాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణ స్వామి, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు,లంక శంకర్, నాగులమల్యాల తిరుపతి, చిటవేణి సదయ్య, పల్లె తిరుపతి, గుడ్ల వెంకటేష్, గజాబింకర్ పవన్, శ్రీనివాస్, మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ తోపాటు బిజెపి పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

